


# స్థాణువు

వేదాంతం శ్రీపతిశర్మ

కోర్టు ఆవరణ చాలా రద్దీగా వుంది. ఆఫీసుకు సంబంధించిన కేసు కాగితాలు పట్టుకుని అడ్వకేటుకోసం అలా కూర్చున్నాను. సివిల్ కోర్టులోనే ఫ్యామిలీ కోర్టు కూడా ఏర్పాటు చేశారు. అక్కడ బంట్రోతు 'సుందర్, శైలజ' అని మూడుసార్లు అరిచాడు. ఏదో గుర్తు కొచ్చి అటు చూశాను. ఆ అమ్మాయి లోపలికి విసురుగా వెళ్లిపోయింది. వెనుక ఎంతో నిదానంగా కళ్లజోడు సర్దుకుంటూ సుందరం నడిచాడు. కూర్చుని వున్నవాడ్ని ఎప్పుడు లేచి నిలబడ్డానో నాకే తెలియదు.

ఇదేంటి? సుందరానికి ఎప్పుడు పెళ్లయింది? ఈ పరిస్థితి ఎప్పుడు వచ్చింది? అక్కడ నిశ్శబ్దం ఏర్పడింది. సుందరం ఓ స్థాణువులా నిలబడి వున్నాడు. కొద్దిగా అలజడి ప్రారంభం అయింది.

* *

చాలాకాలం క్రితం కళాభవనంలో ఒక్కొక్క శిల్పాన్నీ జాగ్రత్తగా చూసుకుంటూ వెళుతున్నాను.

వాటి వెనుక కొన్ని మాటలు కాగితాల మీద వ్రాసి తగిలించారు.

'తెలుసుకోవటం కల. తెలుసుకోకపోవడం కళ'

'హలో' వెనుకనుండి వినిపించింది. అటు చూశాను.

'సుందర్'. తెల్లని కుర్తాలో, గెడ్డంతో అతను చేయి ముందుకు చాచాడు. చేయి కలిపాను.

'ఈ ప్రదర్శన నాదే'. ఈ కళాకారుడు నాకు పరిచయం లేదు. అతనిలో

చొరవ బాగా వుంది.

'శిల్పాన్ని చూస్తున్నారా? వెనుక వున్న సందేశాన్ని చూస్తున్నారా?'

'సమన్వయాన్ని చూస్తున్నాను'

'మీరు వ్రాస్తారా?'

'శిల్పులకు, చిత్రకారులకు ఎందుకో రచయితలంటే గిట్టదు'. నా కార్డు తీసి ఇచ్చాను.

'పొరపాటు...' అన్నాడు. 'నేను ఒప్పుకోను. శిల్పం లేనిచోటు సృష్టిలోనే లేదు. ప్రతి ఆలోచనా ఒక బొమ్మే! కవిత్వంలో శిల్పం లేదా?'

'నిజమే. ఇక్కడ రాతిలోంచే భావాలు జీవమైనాయి. వీటికి భాషతో పనిలేదు. సందేశాలు కొన్ని మీ మాడర్న్ ఆర్ట్‌లాగానే చిక్కు ప్రశ్నలలా మిగిలాయి.'

'భాషలో చెప్పలేనివి ఇక్కడేమైనా దొరికాయా?' అది సవాలులా వుంది.

'ఏమో... అంతా అర్థం... సగం సగంలా వుంది.'

'ఈ మాడర్న్ ఆర్ట్ చూడండి... అర్థం అయ్యే బొమ్మల మధ్య ఒక అబద్ధం – ఒక ప్రశ్న? అవునా? ఒక అబద్ధంలా తయారయి ఒక నిజాన్ని వెతకాలి. ఆత్మశోధన అంటే ఇదే... మరల కలుస్తాను...' చేయి కలిపి ఎవరినో కలవాలని వెళ్లిపోయాడు. పబ్లిక్ గార్డెన్స్ వైపు చూసి మరల లోపలికి చూశాను. రాయితో ఆట ఆడుకుంటున్న మేధావిలా కనిపించాడు.

తెల్లకాగితం నన్ను పిచ్చిగా వెక్కిరిస్తోంది. దాని మీద శిల్పం చెక్కటం ఎలా? ఆశ్చర్యం వేసింది. ఏ మాటా పలుకని బండరాయిలో అంత భావం అలా చిరస్థాయిగా నిలబడిపోయింది. నా పలుకులో శిల్పం లేదు. నా కళలో స్థిరత్వం లేదు. నేను ఓడిపోయాను. ఆలోచించాను. కొన్ని తెల్లకాగితాలు తీసుకుని ఒక సవాలుకు సమాధానంగా 'శిల్పం' అని వ్రాశాను. నిజమే. ఒక కథ పూర్తయిన తరువాత అది ఒక శిల్పంగానే నిలబడాలి. సుందరంగా కనిపించాలి! దానిని ఈ కాగితం మీదనే చెక్కాలి. గంగలా ఆ సుందరి ఇలా జాలువారి అక్షరాలా ప్రవాహంలోకి దిగి మరల ఒక స్థాణువులా కనిపించాలి. కలం మీద కాప్ పెట్టి లేచి నిలబడ్డాను. ఇది సాధ్యమా?

చెల్లని రూపాయిని చెల్లించలేను. ఒక తెల్లకాగితాన్ని చెల్లాచెదురు చెయ్యలేను. నేను శిల్పి కానా? నో... మరల అద్దం ముందరికి వెళ్లాను. అద్దం ముందు నిలబడి కూడా అందమైన ఆలోచనని తప్ప మరొకటి చూడలేని వాడు కవి. అందం ఆలోచనని సృజిస్తుందో లేక ఆలోచనే అందాన్ని పెంచుతుందో, వయసు మీద ఆలోచనలు పెరుగుతాయో లేక ఆలోచనల వలన వయసు మీద పడుతుందో తెలియదు... నాకూ వయసొచ్చింది అనిపించింది!

తనని తాను చూడకుండా అద్దాన్ని చూడగలగడం సాధ్యమా?!

* * *

సుందరాన్ని నేను మరల  ౦సింది ఒక వివాహంలో.

'పెళ్లికూతురు నా క్లాస్‌మేట్'  ౦న్నాడు.

'చిన్నతనంలోనా? కాలేజీల  నా?'

'ఫైన్ ఆర్ట్స్‌లో. చక్కని ఆరి  టెక్ట్'

'కుర్రాడు నా మిత్రుడు' చెప్పాను.

'ఇతను...'

'ఓఎన్‌జిసి.... తవ్వుకుంటూ పోతాడు'.

'బాగుంది. పేకమీద పేక పెట్టినట్టు ఆమె కడితే ఈయన గోతులు తవ్వుతూ వుంటాడా?'

నాకు నవ్వొచ్చింది. 'ప్రస్తుతానికి పెళ్లి నేల మీద జరుగుతోంది. ఇద్దరు కలవాలంటే నేల మీదికి రావటమే రైటు!' అన్నాను.

ఆ అమ్మాయి అతని తలమీద తలంబ్రాలు పోస్తోంది. ఆ మంటపం కింద ఏదో భూపరీక్ష చేస్తున్నట్టు అతను తల పూర్తిగా వంచేశాడు. అంతలో అక్కడ ఏదో ఖనిజం దొరికినట్లు తల ఎత్తి ఆమె తల మీద తలంబ్రాలు పోసేశాడు.

ఇద్దరం వారిని కలిసి ఇవతలకి వచ్చాము.

అటుపక్కగా 'నన్ను చూడండి' అన్నట్లు ఒక అమ్మాయి అటూ ఇటూ చూసుకుంటూ వెళుతోంది.

'మీకు పెళ్లి కాలేదు. అవునా?' అడిగాను.

'నాలాంటి వాళ్లు ఇలా మిగిలిపోవటమే మంచిది' అన్నాడు.

'కళలు కళలే. జీవితం జీవితమే. ఆలోచించండి'

ఇద్దరం గేటువైపు నడిచాం.

'సుందరం గారూ...'

'యస్?'

'నాకు సమాధానం చెప్పలేదు?'

**చెల్లని రూపాయిని చెల్లించలేను. ఒక తెల్లకాగితాన్ని చెల్లాచెదురు చెయ్యలేను. నేను శిల్పి కానా? నో... మరల అద్దం ముందరికి వెళ్లాను. అద్దం ముందు నిలబడి కూడా అందమైన ఆలోచనని తప్ప మరొకటి చూడలేని వాడు కవి. అందం ఆలోచనని సృజిస్తుందో లేక ఆలోచనే అందాన్ని పెంచుతుందో, వయసు మీద ఆలోచనలు పెరుగుతాయో లేక ఆలోచనల వలన వయసు మీద పడుతుందో తెలియదు... నాకూ వయసొచ్చింది అనిపించింది!**

'కళ కళకోసమే. తాజ్‌మహల్ సమాజంకోసం, చైతన్యంకోసం, వంకాయలకోసం కట్టలేదు'.

'ముంతాజ్ వుండేది'

నన్ను జాగ్రత్తగా పరిశీలించాడు. అతనిలో ఏదో రగిలింది. ఆటో ఆపాడు.

'ఇంటికి రండి'

'నేను...'

మాట్లాడకుండా ఆటో ఎక్కి కూర్చున్నాడు. చెయ్యి పట్టుకుని లాగాడు. అది కదిలింది.

'మా ఇంట్లో శిల్పాలేవీ లేవు. భయపడకండి' అంటూనే నన్ను ఇంట్లోకి ఆహ్వానించాడు.

'కూర్చోండి..' అంటూ మంచినీళ్ల బాటిల్ లోపలి నుండి తెచ్చాడు.

'ముంతాజ్‌మహల్ ఒక ఆలోచన. ఒక పట్టుదల అవునా?'

ఎందుచేతనో నేను నిశ్శబ్దంగా వుండాలనే నిర్ణయించాను. అతను ఏదో చెప్పాలనుకుంటున్నాడు.

'షాజహాన్‌కు ఆమె రూపం తెలుసు. ఆమె గుర్తుగా దానిని నిర్మించాడు... నేనూ ప్రేమించాను'

నేను తల ఆడిస్తూ కూర్చున్నాను. నన్ను పరీక్షగా చూశాడు.

'ఏమిటి? అన్నీ తెలిసినవాడిలా ఏమీ మాట్లాడడం లేదు?'

'తెలుసుకోవాలని మాట్లాడడం లేదు'.

సోఫాలో వెనక్కి వాలిపోయాడు. కొద్దిసేపు ఆలోచించి చప్పున లేచి నాకు ఎదురుగా వున్న గది కర్టెన్ నిదానంగా జరిపాడు. ఏం జరిగిందో తెలియదు. అలా లేచి నిలబడిపోయాను. ఆ గదిలో ఒకే ఒక శిల్పం వుంది. ఒక అందమైన స్త్రీ ఎంతో వయ్యారంగా నిలబడి వున్న శిల్పం.

'ఇక్కడ శిల్పాలేవీ లేవన్నారు?'

'రండి. ఇది శిల్పం అని నేననుకోను'. లోపలికి నడిచాను. ఈ మనిషి ఎంత స్వార్థపరుడు? అన్ని శిల్పాలను అక్కడ ప్రదర్శనకు పెట్టి దానిని మాత్రం ఇక్కడ దాచుకున్నాడు.

పరికిణీ వోణీలో వున్న యువతి. బుట్టబొమ్మలా వుంది. బాపుగారు చిత్రకళ మాని శిల్పకళలోకి వస్తే తొలుత దానినే చెక్కేవారనిపించింది. కళ్లు చెదిరాయి...

కుడి కన్నును అనుసరిస్తూ వాలుగా చూస్తున్న ఎడమ కన్ను – కళ్ళల్లోకి కళ్లు పెట్టని వినయం. తన అందాన్ని తానుగా గుర్తించుకుని తనకు అది గుర్తు వుంది అని గుర్తు చేసే సన్నని చిరునవ్వు. నల్లరాతిలోని బుగ్గలు కూడా నున్నని మెరుపులో ఎర్రగా కంద వచ్చేమో అగుపించు నగవు. చిన్నని అదురుతో ముందరకి వాలగా ఆ జడ సౌందర్యం, సంస్కారం జడపాయలలా కలిసి ఒంపుల మీదుగా దూకిన జలపాతంలా తోచింది. దూది మీద అడుగు వేసినందులకు అతి స్వల్పంగా కదలిన నడుములా, తనని ఎవరూ చూడకూడదన్నట్టు, నచ్చినవారైనా చాటుగానే చూడాలనుకుంటూ కదిలీ కదలని ఆ అరికాలి వయ్యారం కింద ఒక చిరునామా – 'శైలజ'.

అతను సిగరెట్ ముట్టించాడు.

'శైలజ' అన్నాడు.

'ఎవరు?' నవ్వాను. అతను కేవలం ఆ శిల్పాన్ని చూపించాడు.

'ఇది జన్మించింది శిలలోంచి. అందుచేత ఆ పేరు పెట్టాను'

'శిల్పాలన్నీ జన్మించేది శిలలోంచే. మరి...'

'నేనూ రాయినే. స్థాణువుని. నాలోంచి ఇంత అందం ఎలా వచ్చిందా అని ఆ పేరు పెట్టాను'

'మాడల్ ఎవరు?'

అతను సమాధానంగా గదిలోంచి వెళ్లిపోయాడు. నేనూ అనుసరించాను. ఇద్దరం కూర్చున్నాం.

'చెప్పండి. ఈ శిల్పంలో జీవం వుందా?'

'ఇది సజీవం. అందుచేతనే మాడల్ ఎవరు అని అడిగాను?'

'మీరు కథలు వ్రాస్తారు. అన్నీ బావుంటాయా?'

'కష్టం'

'ఎందుచేత?'

'ఊహలకి ఎన్నో ప్రతిరూపాలు వుంటాయి. అవే కొన్ని కథలవుతాయి. అన్నీ పరిపూర్ణం కావు'.

'అంటే అన్నీ వజ్రాలు కావు'.

'కరెక్ట్. కొన్ని వేరే రాళ్లు'

'పరిపూర్ణత్వం చెందితేనే అసలు అస్తిత్వం తెచ్చుకునే కళాకృతులుంటాయి!'

'......'

'శైలజ అటువంటి కోవకు చెందిన మొదటి ప్రతిమ'

'అది నిలబడిందీ అంటే అది పరిపూర్ణం అని

అర్థం. అంతేనా?'

'దట్స్ ఇట్'

'అలా అయితే ఈ శిల్పానికి మోడల్ లేదు'

'ఎలా చెప్పారు?'

'సజీవమైన మోడల్ కాలక్రమానికి నిబద్ధం. శ్వాస నిశ్వాసలకు లోనౌవుతుంది. ఆలోచనలకూ, భావాలకూ, తాపాలకూ గురవుతుంది...'

తను గింజుకున్నాడు.

'వద్దు. ఈ సమాజం ఇందులోకి వద్దు. మీ కథ నాకు వద్దు...'

నేను నవ్వాను. 'మరి పెళ్లి చేసుకోరా?'

అతను లేచి ఆ గది తలుపులు మూసేశాడు.

'శైలజను రానీయండి. తప్పకుండా చేసుకుంటాను'.

'అంత ఆత్మవిశ్వాసం వుందా? ఈ శిల్పం లాంటి పిల్ల...'

అతను చేయి అడ్డుపెట్టాడు. 'వుంది. ఎక్కడో వుంది. లేకపోతే నా చేతిలోంచి ఇవతలకి రాదు. అది నా ఆత్మకు తెలుసు!'

నేను శలవు తీసుకుని లేచాను. పిచ్చివాళ్లనీ, గొప్పవాళ్లనీ పెద్దగా పోల్చుకోలేని కాలం ఇది అని నాకు తెలుసు!

'శైలజకు మీకు వివాహం జరగాలని కోరుకుంటున్నాను. కానీ ఒక మిత్రుడిలా ఒక సలహా ఇవ్వదలచుకున్నాను'

'చెప్పండి'

'మీ శిల్పానికి వయసు కూడా స్థాణువు. కానీ శైలజకు వయసు అనుక్షణం మారుతూ వుంటుంది. ఈ శిల్పాన్ని కాలం మీద రుద్దకండి. కాలం స్థాణువుని చూడదు. ఊరకే కాటు వేస్తుంది!'

అవునన్నట్లు తల ఊపాడు. అతనిలో మాటకారితనం బాగానే వుంది.

'ఈ తలుపుకు తాళం వెయ్యనా?' జాలిగా అడిగాడు. విరగబడి నవ్వాను.

'మీ ఇష్టం. తాళంచెవి జాగ్రత్త!'

నవ్వుతూనే ఆవగా చూశాడు. నేను వచ్చేశాను.

* * *

సుందరానికి శైలజే దొరికిందా లేక శైలజ లాంటి అమ్మాయితో వివాహం జరిగిందా అనే ప్రశ్నకి సమాధానం ఇలా కోర్టులో కనపడుతుందని ఊహించలేదు. జాగ్రత్తగా అటు చూశాను. సందేహం లేదు. శైలజే. ఒక చిత్రమైన ఆలోచన కలిగింది. శిల్పాలు అందంగానే వుంటాయి. అందమైన అమ్మాయి వెనుక ఎన్ని చరిత్రలో, మరెన్ని సుడిగుండాలో ఎవరికి తెలుసు? మనిషి ఊహ ఎంతైనా అందంగా వుండవచ్చు. మనిషి నుండి మనిషి కాకుండా ఊహల నుండి మనిషి పుడితే...

'సుందర్ అనబడే ఈ వ్యక్తి ఈ అమ్మాయిని ఎలక్ట్రిక్ షాకలతోనూ, శారీరక హింసతోనూ వేధించాడు. అనుక్షణం కట్నకానుకలకోసం బాధపెట్టి ఇంటిలో నుండి తరిమేశాడు. ఈ కష్టాలకు విసుగుచెంది నిరాశా నిస్పృహలలో నా క్లయింట్ ఇతని నుండి విడాకులు కోరుకుంటున్నది'. ఆ లాయరు చాలా త్వరత్వరగా ఫలానా రైలు ఫలానా ప్లాట్‌ఫార్మ్ మీదికి వస్తున్నది అన్నట్లు చెప్పాడు.

ఇవతల నిలబడ్డ లాయర్ ఇంకొక రైలు గురించి చెబుతున్నాడు.

'నా క్లయింట్ ఒక ప్రసిద్ధ శిల్పకారుడు. పేరున్న పెద్దమనిషి. ఏరికోరి శైలజ అనబడే ఈమెను వివాహం చేసుకున్నాడు. కానీ ఈ అమ్మాయికి వివాహం పట్ల అవగాహన లేక తనంతట తానుగా ప్రతిసారీ గొడవపడి ఇంటిలోంచి వెళ్లిపోతుంది'

జడ్జిగారు వేలంపాటలో ఏదో వ్రాసుకుంటున్నట్లు వ్రాసుకుని కేసును మూడు నెలలవరకూ పొడిగించారు. అందరూ వాకిట్లోకి వచ్చారు.

నాకు సంబంధించిన లాయర్ గారికి కాగితాలు ఇచ్చి అక్కడ ఫోటోస్టాట్ మనిషి దగ్గర నిలబడ్డ సుందర్ భుజంమీద మెల్లగా చెయ్యి పెట్టాను...

ఆ హోటల్ చాలా పాతది. ఇద్దరం ఎదురుబొదురు కూర్చున్నాం. కళ్లజోడులోని అద్దాలు ఊడి ఇవతలకి పడేట్లుగా తుడుస్తున్నాడు సుందరం.

'ఏం జరిగింది?'

'కోర్టుకు నేను రాలేదు. చూశారుగా తంతు? ఎంత హాస్యాస్పదంగా వుందో? విడాకులు మంజూరయినా కలిసి వుండవచ్చు. కాకపోయినా వేరే వుండవచ్చు. మరి విడాకులెందుకు? కోర్టులెందుకు?'

'వీసాలకోసం!'

'కరెక్ట్!'

వెనక్కి వాలి చేతులు కట్టుకున్నాను. ఏదో జరిగింది. అనుమానంగానే వుంది. శైలజ ఇతనికి దొరకటం ఒక అద్భుతమైన థ్రిల్ అయితే నాకు ఎందుకు చెప్పలేదు?

'రాతిలోంచి శిల్పాలు సృజించిన మీరు ఎలక్ట్రిక్ షాక్స్ ఇచ్చారంటే..'

'ఎందుకివ్వకూడదు?'

'షాక్ నాకు తగిలింది.

'సమస్య ఏంటి?'

'అభియోగం పడ్డాక దానిని నమ్మకూడదు అనేందుకు ఆధారాలుండవు. ఇది విచారణ. మాకు కలయిక లేదు...' చెప్పాడు. '... నన్ను శత్రువులా చూస్తుంది. వేరే గదిలో పడుకుంటుంది. ఏదైనా చెప్పటానికి ప్రయత్నిస్తే కసురుకుని నా గొంతు పట్టేస్తుంది. విదిలించుకుని వెళ్లిపోతే తనలో తాను ఏవేవో మాట్లాడుకుంటూ, పిచ్చిగా నవ్వుకుంటూ అప్పుడప్పుడు ఏడుస్తూ రాత్రంతా గడిపేస్తుంది'.

'డాక్టర్లు చూడలేదా?'

'ఏ రోగమూ లేదన్నారు'

'పెళ్లి ఇష్టం లేదా?'

'పూర్తి ఇష్టంతో చేసుకుంది. పెళ్లి ముందర గ్రీటింగ్ కార్డు కూడా పంపింది'

'బంధువులు పట్టించుకోలేదా?'

'మీరు భలేవారు. మా అమ్మాయికి ఏ లోపమూ లేదు. చిన్నప్పటినుండీ మాకు తెలుసు అని చెబుతూ నేనే ఏదో అతిగా వ్యవహరిస్తున్నానంటూ నన్నే బాధపెట్టారు.'

'మిమ్మల్ని నమ్మలేదు'.

'అసలు మాట్లాడనే లేదు'

'మీరు పడుతున్న బాధ వారి సమస్యలో భాగం కాదని వాళ్ల ఉద్దేశ్యం. అవునా?'

'అసలు నాకు బాధ ఏంటి అనేది వాళ్ల పాయింట్. నేను అమ్మాయిని బాధ పెట్టానని ఛార్జ్!'

ఈమె బంధువులు ఇతనిని పూర్తిగా విస్మరించి వాళ్లల్లో వాళ్లు చేసుకున్న రిసెర్చ్ హాస్యాస్పదంగా తోచింది.

'మరి కేసెందుకు? ఎలా?'

ఆమెకు ఒక అక్క వున్నది. ఆ మధ్య తన వెంట



## తనీషా టెంపర్

టెంపర్‌మెంట్‌లో తనీషా వాళ్లమ్మ తనూజాకు పూర్తి డిటో. నిన్నగాక మొన్న తను సినిమాల్లోకి వచ్చింది. ఇంతలోనే నచ్చని దర్శకులను వేలెత్తి చూపించే సాహసాలు ఆరంభించేసింది. చూడగా చూడగా వాళ్లక్క కాజోలే నయమనిపిస్తోంది. కరణ్‌జోహార్‌కీ, కాజోల్‌కి బోలెడంత స్నేహం. ఈ మధ్యనే కరణ్ తీసిన కల్ హోనా హో సినిమాలో ఓ పాటలో సర్‌ప్రైజ్ అప్పియరెన్స్ కూడా ఇచ్చింది. కరణ్ ఇప్పుడు తన అసిస్టెంట్‌ను దర్శకునిగా పరిచయం చేస్తూ ఒక క్రైమ్ థ్రిల్లర్ తీస్తున్నాడు. అందులో తనీషాకు చాన్స్ ఇస్తాడని అంతా అనుకున్నారు. కానీ అతను ఇషా, లారాదత్తాలను తీసుకున్నాడు. తనీషాకు ఒళ్లు మండిపోతోంది. 'అతను తారలను తప్ప ఇంకెవరినీ తీసుకోడనుకుంటాను. నేను తారను కాదుగదా' అంటూ మూతి ముప్పై మూడు వంకరలు తిప్పుతోంది.

తీసుకుని వెళ్లిపోయింది. నాకు సమాచారం కూడా లేకుండా ఒక సంవత్సరకాలం ఇంట్లో పెట్టుకుంది.

'మీరు వెళ్లలేదా?'

'నా మీద పోలీస్ కేసు పెట్టారు. లాకప్‌లోనూ వున్నాను. శైలజ స్వయంగా విడిపించింది'

'నాన్‌సెన్స్. ఎలా ఊరుకుంటున్నారు?'

'నేను స్థాణువుని. చపలత్వం నాకు లేదు. నేను స్పందిస్తాను. కానీ చిరునవ్వే దానికి తార్కాణం. నా మీద తల వాల్చుకుంటే ఆదుకుంటాను. తల బాదుకుంటే బాధ మీకే... ఈ మాటలు మీకు చెప్పినట్లే చెప్పి అక్కడినుండి వచ్చేశాను. ఆ తరువాత ఇదే పద్ధతిలో ఇలా మూడు నెలలకోసారి నిలబడుతున్నాను'.

'విడాకులు వద్దా?'

'నేను శైలజను వదలను'

'మరి ఎలా? ఈ కథకు అంతం ఏది?'

'నో ప్రాబ్లమ్. నేను చెక్కిన శిల్పం ఎంత నిజమో, శైలజ అంత నిజం. నా వివాహం అంత నిజం. శైలజ తిరిగి వస్తుంది. అదీ అంతే నిజం'.

కాఫీ రెండు కప్పుల్లో సమానంగా పంచాను.

'ఒక మాట అనుకున్నాం. మరల అనుకుందాం...? చెప్పాను. పరిపూర్ణత్వం చెందితేనే అస్తిత్వం కలిగేది నిజమైన శిల్పం. ఈ కథకీ పరిపూర్ణత్వం వుంది. అతి తథ్యం'

'శిల్పం నుంచి కథ వైపుకు వచ్చారు'

'కరెక్ట్. ప్రజలలో పడ్డప్పుడు శిల్పానికి కూడా భాషతో పనుంటుంది.'

'అంటే?'

'ఈ కప్ పంచుకున్నట్లు ఈ కథనూ పంచుకుందాం. అది మీ శిల్పం. ఇది నా కథ. చూశారూ.. శిల్పంలేని చోటు లేదని తొలుత మీరన్నారు. నేనూ కాగితం మీద ఒక శిల్పం చెక్కుతున్నాను'

* * *

'శిల్పం' కథ పూర్తి చెయ్యక తప్పదు. కాగితాలు ముందర పెట్టుకుని ఆలోచించాను. కళ్లల్లో సుందర్ మెదులుతున్నాడు. ఇతను పూర్తి కళాకారుడు. బహిర్గతమైన సవాళ్లను అస్సలు పట్టించుకోడని అర్థమయింది. అందుకే కాబోలు శైలజ దొరికిన సంగతి నాకు చెప్పి మెప్పు పొందాలనుకోలేదు.. ఎందుకో ఈ కథ తప్పకుండా పూర్తవుతుందన్న నమ్మకం కలిగింది. అటూ ఇటూ తిరుగుతూ మరల అద్దం ముందర నిలబడ్డాను. అద్దం ముందర నిలబడి కూడా తన జీవిత భాగస్వామిని తప్ప మరొకరిని చూడలేని వారు భార్యాభర్తలు... ఆలోచనకి ఆశ్చర్యం వేసింది. ఒకే శిల్పంలో ఇద్దరూ ఎందుకు కనబడకూడదు? అర్ధనారీశ్వరుడు స్థాణువు కాడా?

అనుకోకుండా 'శిల్పం' తెల్ల కాగితం మీద తయారవుతూ వెళ్లిపోయింది. సుందర్ కొద్దిసేపు స్త్రీగా మారాడు. భూమికి భారం కాకుండా భూ భారాన్ని మోసే ఇల్లాలు ఒక శిలలా – ఆధార శిలలా కథలో నిండిపోయింది. భర్త తిరిగి వస్తాడన్న ఆశతో జీవిస్తూనే ఎంతోకాలం గడిపేసి తనలోనే భర్తను చూసుకుంటూ పిల్లలను పెంచుకునే స్త్రీమూర్తి కథానాయికగా ముందుకు వచ్చింది.

కానీ నా సహోద్యోగి చదివి తిరిగి ఇస్తానని ఇంటికి తీసికెళ్లి తిరిగి ఇవ్వలేదు. నేను సుందరం లాంటి కళాకారుడ్ని కాలేను. అతనికి ఆ కథ చూపించాలనే తాపత్రయం అలానే వుండిపోయింది!

***

ఒకరోజు ఆఫీసు నుండి ఇంటికి రాగానే ఫోన్ వచ్చింది.

'సుందర్'

'చెప్పండి'

'క్షణంలో మా ఇంట్లో వుండాలి'

'ఏం జరిగింది?'

అతను ఫోన్ పెట్టేశాడు. గబగబా దుస్తులు మార్చుకుని అక్కడికి వెళ్లాను. సుందర్‌తో ఎవరో ఒక మహిళ కూర్చుని వుంది. నన్ను నేను పరిచయం చేసుకున్నాను. నా కాగితాలు అక్కడ టీపాయ్ మీద వున్నాయి. ఆశ్చర్యం వేసింది.

'నా పేరు హైమ...', ఆ చెబుతోంది. '.... నన్ను మీరు క్షమించాలి. మీ కథ చదివాను. మా అన్నయ్య మీ కథలు ఇంటికి తెస్తూ వుంటాడు'. అక్కడ వున్న మంచినీళ్ల గ్లాసు ఖాళీ చేశాను.

'మీకు నా కథ ఎవరు చెప్పారు?' అడిగింది. ఆమె అడిగిన విధానం నన్ను భయపెట్టింది.

కుర్చీలో వెనక్కి వాలిపోయాను. వాళ్లిద్దరూ నవ్వటంతో ఊపిరి పీల్చుకున్నాను.

అనుకోకుండా 'శిల్పం' తెల్ల కాగితం మీద తయారవుతూ వెళ్లిపోయింది. సుందర్ కొద్దిసేపు స్త్రీగా మారాడు. భూమికి భారం కాకుండా భూ భారాన్ని మోసే ఇల్లాలు ఒక శిలలా – ఆధార శిలలా కథలో నిండిపోయింది. భర్త తిరిగి వస్తాడన్న ఆశతో జీవిస్తూనే ఎంతోకాలం గడిపేసి తనలోనే భర్తను చూసుకుంటూ పిల్లలను పెంచుకునే స్త్రీమూర్తి కథానాయికగా ముందుకు వచ్చింది.

'మీ కథ నాకు తెలియదు...' చెప్పాను. 'సుందర్ చెప్పినట్లు ఒక అబద్ధం కొనితెచ్చుకుని నిజాన్ని నిలబెట్టాలి. కాకపోతే మీరేలా ముందరికి వస్తారు?'

ఆమె చిరునవ్వు నవ్వింది. వయసు నలభై దాటి వుండవచ్చు.

'నేను శైలజకు వదినవవుతాను. నాకూ వాళ్లకీ చాలాకాలంగా సంబంధాలు లేవు'

'వదిన అంటే?'

శైలజ అన్నకు నేను భార్యను. మా పెళ్లికి శైలజ చాలా చిన్నపిల్ల. నేను శైలజను గారాబంగా చూసుకున్నాను. మా వారు నన్ను పూర్తిగా చూడను కూడా చూసేవారు కారు. దాదాపు పది సంవత్సరాలు మేము మాట్లాడకుండానే గడిపేశాం. మాకు ఒక పాప వుంది. శైలజ వివాహం జరిగేవరకూ ఆగి ఆ తరువాత వారు నన్ను వదిలేశారు. నేను మీకు ఇవన్నీ చెబుతున్నది మీ కథ, శిల్పం వగైరాలకోసం కాదు. కథలో సుందరం గారి ప్రస్తావన, శైలజ ప్రతిమ చూసి నేరుగా ఇక్కడికి వచ్చాను. ఇవి... ఈ ఉత్తరాలు చూడండి.''

పాత ఇన్‌లాండ్ లెటర్స్ మా ముందు పెట్టింది. శైలజ తన ఇంట్లోంచే తన వదినకు వ్రాసిన ఉత్తరాలవి. వదినను పోరాడమని చెబుతోంది. మగవాళ్లు స్త్రీలను సంతానం కలిగిన తరువాత ఇలా నిర్లక్ష్యం చేయటం తప్ప మరేం చేస్తారని ప్రశ్నిస్తోంది. శారీరక సంబంధం లేకుండా పురుషుడు స్త్రీని ఎందుకు ఆదరించడు? ఎందుకు ఆదరించకూడదు? అని దాదాపు వ్రాతపూర్వకంగా అరుస్తోంది.

'మీరు విడాకులు కోరలేదా?' అడిగాను.

'ఏం చేస్కోను ఆ డాక్యుమెంట్స్! కలిసి కలయిక లేని వింత జంటలు ఎన్నో. నేను శిలగా మారి చాలా కాలం అయింది. మా నాన్న చెబుతూ వుండేవారు – పర్వతరాజు కుమార్తె అయిన పార్వతి ఒక తపస్సుచేత స్పందన చెంది స్థాణువైన పరమశివునిలో లీనమవుతుంది. ఈ భావనకోసమే వివాహంలో పెండ్లికుమార్తె చేత గౌరీపూజ చేయిస్తారు. నాచేత పొరపాటుగా ఈ పూజ ఎక్కువ చేయించినట్లున్నారు. మరల రాయిగా మారాను...'

'మీరు శైలజతో మాట్లాడితే?'

'నేను మాట్లాడటం అయిపోయింది....' ఆమె చెప్పింది. '... భార్య వలన తన గౌరవ మర్యాదలు పెరిగే ప్రతి భర్తా భార్యను గంగలా నెత్తిమీదనే ధరిస్తాడు. తనకోసం సర్వం ధారపోసేస్తే తన అస్తిత్వాన్ని కూడా భార్యతో కలిపేస్తాడు. నేనూ, నా గొప్పా అన్నంతసేపూ మరల రాయిలా మారుతూ వుంటాడు...' ఎందుకో ఆమె కళ్లు చెమర్చాయి. '.... భార్యాభర్తల ఇరువురి గౌరవం భార్య చేతులలోనే వుంటుందని నేను శైలజకు చెప్పటం అయిపోయింది. ఈరోజే మీ శిల్పం పూర్తి అయింది...'

నా ఎదురుగా వున్న గది కర్టెన్ తెరచుకుంది. ఆ శిల్పం కదలి వచ్చినట్టు శైలజ నా ముందరకి వచ్చి ఒక ప్రతిబింబంలా నిలబడింది. ఎందుకు లేచానో లేచి నిలబడ్డాను.

'నా భార్య శైలజ', సుందరం చెబుతున్నాడు. ఆమె నమస్కారం చేసి వంటింట్లోకి వెళ్లిపోయింది.

'మీ కథ గెలిచింది..', సిగరెట్ ముట్టించి సుందరం చెబుతున్నా. '... మీరు చెక్కిన శిల్పం నా శిల్పాన్ని పూర్తి చేసింది'.

నేను తేరుకున్నాను. 'నేను చేసిందేమీ లేదు...' చెప్పాను. 'మీ శిల్పానికి భాష చేర్చాను. కాకపోతే ఈ ప్రతిమలో సుందరం ఎక్కడ అని వెతుకుతున్నాను..'

'ఇది శైలజ ప్రతిమ'

'కాదు...' శైలజ వెనుక కాఫీ కప్పులతో నిలబడింది. '... ఆయన స్థాణువు. ఆయనలోనే నన్ను తీర్చిదిద్దారు. నిజమైన అనుబంధానికి పరిభాష భాషలో లేదు'.

మతిపోయింది!

* * *

శలవు తీసుకుని నేను, హైమ రోడ్డుమీదకి వచ్చాం. ఆమె నమస్కారం పెట్టి ఆటో ఎక్కి వెళ్లిపోయింది. అటే చూస్తూ నిలబడిపోయాను. బంధువులు చేయమని దాటేసిన పనిని దూరంగా వున్న ఈమె చేసి చూపించింది. పరిపూర్ణత్వం చెందిన తరువాతనే ప్రతి కళాకృతికీ ఆకృతి ఏర్పడుతుంది. శిలలా, అహల్యలా నిరీక్షిస్తున్న ఈమె ఓ ప్రశ్నను పూరించి, ఓ కథను పూర్తిచేసి శిల వలన ఎంత ప్రయోజనం అని చెప్పింది. ఏకాకిగా వుంటూ, ఏకశిలగా బ్రతుకుతూ చైతన్యంలేని బండరాళ్ల మాటున చిరునవ్వుతో స్పందిస్తూ సహజమైన శిల్పంలా ఆమె నాకు తోచింది. నాలోని భాష కూడా తనలోని చలనాన్ని, సంచలనాన్ని, శబ్దాన్ని దాటి నిశ్శబ్దంలోకి వెళ్లిపోయింది... ఏమాత్రం స్థిరత్వం లేని నేను కొద్దిసేపు మరో స్థాణువులా నిలబడ్డాను!